జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని

# యజ్ఞంలా నిర్వహించాలి



25వ పేజీలో..

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 08, ఆగస్ట్ 2024 పేజీలు: 04

## మామునూర్ ఎయిర్‌పోర్టుకు










# ఎట్టకేలకు మోక్షం

- వరంగల్ ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు చర్యలు
- భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఎయిర్ పోర్టు అథారిటీ అఫ్ ఇండియాతో సంప్రదింపులు



వరంగల్(నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)ఆగస్టు 07:

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ప్రామిస్ చేసిన విధంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ వరంగల్ ఎయిర్ పోర్టు ను పునరుద్ధరించాడానికి చర్యలు చేపట్టింది. ఇందుకోసం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఎయిర్ పోర్టు అథారిటీ అఫ్ ఇండియా-ఎఎఐ అధికారులతో సంప్రదింపులు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. నిజానికి 1980ల్లోనే మామునూరు కు హైదరాబాద్ నుండి విమాన సర్వీసులు నడిచేవి. కానీ, గత ప్రభుత్వాల పట్టింపు లేక, విమాన ప్రయాణం అప్పట్లో ఖరీదైన వ్యవహారంగా ఉండేది కనుక, క్రమంగా సర్వీసులు రద్దయ్యాయి. అదేకాకుండా, విమానాశ్రయానికి సంబంధించిన భూమిని కబ్జాదారులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చేయడంతో దాని పరిధి తగ్గిపోయింది. ఒకప్పుడు 1140 ఎకరాలున్న ఎయిర్‌పోర్టు ఇప్పుడు 693 ఎకరాలకు తగ్గిపోయింది. విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభించాడానికి గత బిఆర్ఎస్(బిఆర్ఎస్ గవర్నమెంట్) ప్రభుత్వం గట్టిగానే కృషి చేసింది. దాంతో రెండు దఫాలుగా ఏఏఐ అధికారులు (ఎఎఐ ఆఫీసర్స్ ) మామునూరు ఎయిర్‌ఫీల్డ్‌ను క్షుణ్ణంగా తనిఖీలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత తమకు రూ.1200 కోట్ల నిధులు కావాల్సిందిగా, అదనంగా రన్‌వే ను 1.8 కి.మీల నుండి 3.9కి.మీలకు పెంచడానికి మరో 300 ఎకరాల కూడా ఇవ్వాల్సిందిగా ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ప్రతిగా ప్రభుత్వం, తాము రూ.500 కోట్ల మిగతా 2లో..

# వణికిస్తున్న డెంగ్యూ..



## హైరిస్క్ జిల్లాలివే..: అలర్ట్



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ బ్యూరో)-ఆగస్టు 07:

తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూ కేసులు విజృంభిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ డెంగ్యూ కేసులు నమోదవుతున్న పరిస్థితి కనిపిస్తుంది. రాష్ట్రానికి డెంగ్యూ ముప్పు పొంచి ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా 2071 ప్రాంతాలలో విజృంభించే అవకాశం ఉందని అధికార యంత్రాంగం భావిస్తోంది.

### తెలంగాణా ప్రజలకు డెంగ్యూ ముప్పు..

ఆయా ప్రాంతాలలో నివసించే 65.62 లక్షల మంది ప్రజలకు డెంగ్యూ ముప్పు పొంచి ఉందని తాజా పరిస్థితులతో అర్థం అవుతుంది. ఈ క్రమంలో ప్రజలను డెంగ్యూ బారి నుండి కాపాడడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ప్రతి జిల్లాలోనూ డెంగ్యూ నివారణకు అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది.

### ఈ జిల్లాలలోనే డెంగ్యూ హైరిస్క్ జోన్లు..

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్, ఖమ్మం, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్ లో పెద్ద ఎత్తున కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని రాష్ట్రవ్యాప్తంగా దోమల నివారణ పైన ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దోమల నివారణకు, మిగతా 2లో..

# జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని
# యజ్ఞంలా నిర్వహించాలి





- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్, ఆగస్టు 8:

నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం...పచ్చదనంలో పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు అమ్రాబాద్ మండలం లోని మాచారం గ్రామంలో బుధవారం గిరిజనులతో కలిసి ప్రత్యేకంగా మాట్లాడిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించి పూర్తి స్థాయిలో విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బుధవారం స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ప్రత్యేక అధికారిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, జిల్లా కలెక్టర్ అమ్రామాద్ మండలంలోని మాచారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్‌కు జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడీలు పూలమొక్కను అందచేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్రామాద్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శరత్, మహిళలు అధికారులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి శరత్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి పట్టణ, గ్రామస్థాయి అధికారులు ప్రజలకు తెలియజేయడంతో పాటు వారితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన అధికారులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భవనం వద్ద నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించి నీరు ఇంకుడు గుంతలోకి వచ్చేలా చేయడం పట్ల అక్కడ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో, పాఠశాలలు, కార్యాలయాల వద్ద తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్య కార్యదర్శి కోరారు. ప్రభుత్వం ద్వారా రైతులకు రుణమాఫీ, రైతుబంధుతో పాటు ఆయా పథకాలు, వారికి అందుతున్న తీరును, అందుకు సంబంధించిన వివరాలను గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఆధార్, రేషన్ కార్డులు లేని వారు ఎంత మంది ఉన్నారనే విషయాలను తెలుసుకొని... ఇప్పటికీ రేషన్ కార్డులు లేని వారు వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా డిటిడబ్ల్యూఓకు సూచించారు. ఈ సందర్భంగా తమకు ఐటీడీఏ కింద బోర్లు వేయించాల్సిందిగా కొందరు రైతులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శరత్ దృష్టికి తీసుకురాగా... అందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి బోర్లు వేయిస్తామని రైతులకు తెలిపారు. అలాగే మరికొందరు కొత్తగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని విన్నవించుకోగా అందుకు స్పందించిన డాక్టర్ శరత్ ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించిన అధికారులు గ్రామస్తులకు అవసరమైన మొక్కలను నర్సరీలో పెంచాలన్నారు. ప్రస్తుతం అవి అందుబాటులో లేనట్లయితే వేరే చోట నుంచి తెప్పించి గ్రామస్తులకు అందచేసి వారితో మొక్కలను నాటించి వాటిని పెరిగి పెద్దవిగా అయ్యేలా చూడాల్సిందిగా సూచించారు. దీంతో పాటు గ్రామంలో డంపింగ్ యార్డును పరిశీలించి తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శరత్ సూచించారు. అనంతరం అధికారులు గ్రామంలోని సీతారామాజంజనేయుల స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పనులు, కార్యక్రమాల పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దేవ సహాయం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కృష్ణ, గ్రామీణాభివృద్ధి అటవీ అధికారులు, డిటిడిఓ ఫిరంగి, జిల్లా ఆశ్రమ పాఠశాల వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసి పేరు తెచ్చుకోవాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 07

ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా అంకితభావంతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని గుడిబండ తండా మాజీ సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ అన్నారు. బదిలీపై వెళ్లిన గుడిబండ తండా పంచాయతీ కార్యదర్శి పి. ఉపేందర్, నూతనంగా నియమితులైన కార్యదర్శి బి. రాజమణి లను బుధవారం మండలంలోని గుడిబండ తండాలో మాజీ సర్పంచ్ శోభన యాకూబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి నూతన కార్యదర్శికి స్వాగతం పలికి, బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.... పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ఎక్కడ పని చేసినా ప్రజల గుండెల్లో నిలిచేలా విధి నిర్వహణ ఉండాలన్నారు. పాలకవర్గం పదవీకాలం ముగిసినందున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీఏ రమాదేవి , కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సిహెచ్ జితేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.





# వణికిస్తున్న డెంగ్యూ..

(మొదటిపేజీ తరువాయి..)

డెంగ్యూ కట్టడికి కృషి చేస్తోంది.

**హైరిస్క్ జిల్లాలలో అధికారులు అలెర్ట్**

ఇదిలా ఉంటే కురుస్తున్న వర్షాలకు తోడు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముఖ్యంగా డెంగ్యూ పైన హైరిస్కు ఉన్న జిల్లాలలో అధికారులు అప్రమత్తమయ్యారు. డెంగ్యూ తో పాటు మలేరియా కూడా విజృంభిస్తున్న క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోంది.

**ఆస్పత్రులలో ప్రత్యేక వార్డులు..**

ముఖ్యంగా రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు డెంగ్యూ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య పెరుగుతున్న కారణంగా ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ జిల్లాలోనూ ప్లేట్ లెట్లను కూడా అందుబాటులో పెడుతున్నారు. వైద్య సిబ్బంది కొరత లేకుండా చూస్తున్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ సోకిన వారు సాధారణ జ్వరం అని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.



# మామూనూర్ ఎయిర్‌పోర్టుకు ఎట్టకేలకు మోక్షం

(మొదటిపేజీ తరువాయి..)

నిధులు, 253 ఎకరాలు మాత్రమే ఇవ్వగలమని చెప్పడంతో ప్రాజెక్టు అటకెక్కింది. గత ఏడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ నిమిత్తం జిఓ నెం. 36 (%+ూ మీా చీశీ%.36)కూడా జారీచేసింది. విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న గడపల్లి, గుంటూర్ పల్లి, నక్కలపల్లి, మామునూరు గ్రామాలలో ఈ భూసేకరణ జరపాల్సిందిగా వరంగల్ కలెక్టర్‌ను ఆదేశించింది. వరంగల్‌లో ఎయిర్‌పోర్టు నెలకొల్పడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా హైదరాబాద్ లోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు(ఆర్జిఐఎ)అధికారులకు కూడా విజ్ఞప్తి చేసింది. కేంద్రం కూడా తమ ఉడాన్(యూడిఎ ఎన్)పథకంలో వరంగల్ ఎయిర్‌పోర్టును కూడా చేర్చి, దాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఇంతలో ఎన్నికలు రావడంతో పనులు కాస్తా ఆగిపోయాయి. ఈ మధ్య రాష్ట్ర కేబినెట్ నిర్వహించిన సమీక్షాసమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ఏఏఐ అధికారులు కోరిన మేరకు భూమిని కేటాయించాలని (ల్యాండ్ ఆలోట్టెడ్ అస్పర్ ఏఏఐ 'ఎస్ రిక్వెస్ట్ ) నిర్ణయించింది. అంతేకాకుండా దీనికి సంబంధించిన తదుపరి చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. గతంలో అనుమతులిచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూడా కేంద్రంలో ఉండటం, కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి(సెంట్రల్ సివిల్ అవియేషన్ మినిస్టర్ )గా తెలుగు ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటం కలిసొచ్చే అంశంగా, వరంగల్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయం(ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు )గా తీర్చిదిద్దేందుకు ఇదే మంచి అవకాశమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# డబ్బులు వస్తాయనుకొని క్యూఆర్ కోడ్ పంపితే 43 వేలు కాజేశారు

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి) అగస్ట్ :07 సిర్గాపూర్

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సిర్గాపూర్ మండల పరిధిలోని హేమ్లా నాయక్ తండాకు చెందిన రాథోడ్ కిషన్ దండ్రి సురేష్ నాయక్ ఇతని బావమరిదికి తన భార్య డెలివరి డబ్బులు 12 వేలు పంపిస్తామని అంగన్వాడి ఆఫీసు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి క్యూఆర్ కోడ్ పంపిస్తే దానికి డబ్బులు పంపిస్తామని చెప్పగానే అతని వద్ద స్మార్ట్ ఫోన్ లేకపోయిన అతని బావ కిషన్ ని క్యూఆర్ కోడ్ పంపించమని చెప్పడు. కిషన్ ఫోన్ పే క్యూఆర్ కోడ్ పంపించగానే అవతల వారు చెప్పినట్టు అన్ని ఒకే కొట్టగా అతని ఖాతాలో నుండి విడుతల వారీగా 43570/- డబ్బులు అకౌంట్లో నుండి పోయాయి. వెంటనే 1930 కాల్ చేయడం వల్ల 25500/-డబ్బులు హెూల్డ్ లో ఉన్నవి దీని పైన కిషన్ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. అలాగే మండల కేంద్రం, పరిధిలోని



ప్రజలకు ఎస్సై వెంకట్ రెడ్డి ముందస్తుగా తెలియజేయునది ఏమనగా ఏదైనా క్యూఆర్ కోడ్ గానీ, ఓటీపీ గానీ, డబ్బులు పంపిస్తాం డీటెయిల్స్ పంపించమని, అప్లికేషన్ ఫైల్ క్లిక్, లింక్స్ ఓపెన్ చేయమని గానీ చెప్పితే చెయ్యకూడదన్నారు. క్యూఆర్ కోడ్లు గాని అస్సలు పంపించవద్దు, సైబర్ నేరగాళ్లు ఇప్పుడు ఉన్న, నడుస్తున్న స్కీమ్స్ గురించి చెప్పి డబ్బులు లాగుతారని జాగ్రత్తగా ఉండలని అన్నారు.



## కేజీబీవీని సందర్శించిన సేఫ్టీ మరియు సెక్యూరిటీ బృందం

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )అగస్ట్ :07 సిర్గాపూర్

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ కేజీబీవీని బుధవారం సేఫ్టీ మరియు సెక్యూరిటీ బృందం తనిఖీలో భాగంగా వాటితో పాటు జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ మరియు వారి పాఠశాల ఉపాధ్యాయురాలు నాయికిని నిర్మల, శివ కుమార్ సిఆర్పి సందర్శించారు. నిర్దేశించిన ఫార్మాట్ లో వివరాలు అన్ని కూడా ప్రత్యక్షం గా చూసి నమోదు చేశారు. ఉపాధ్యాయులను, వంట వారిని, బాలికలను అడిగి ఇక్కడ జరుగుతున్న ప్రతి రోజు కార్యక్రమాలు తెలుసుకుని నమోదు చేసుకున్నారు. బోజనము మెనూ ప్రకారం అందుతుందా లేదా అన్న వివరాలను తెలుసుకున్నారు. బాలికలు అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఒక వార్షిక సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహించబడుతుందన్నారు. మానిటరింగ్ వివరాలు సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి సంగారెడ్డి గారికి అందజేయబడుతుందన్నారు.

## నల్లవాగు హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు:డా"ప్రతిభ

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి) అగస్ట్ :07 సిర్గాపూర్



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం నాడు సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతిభ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రతిభ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై చికిత్సలు నిర్వహించి మందులు, మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం పట్ల సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, ఎంపీహెచ్ఈఓ చంద్రశేఖర్, హెచ్.ఎ రాంచందర్, ఏ.ఎన్.ఎం కృష్ణవేణి, టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ బకాసురులు

( నేటి ఫోకస్ న్యూస్ ) ఆగస్టు 7:

అయ్యా సారు బీరంగూడ గుట్ట కమాన్ ప్రాంతంలో 993 గల సర్వేనెంబర్ 5000 గజాల ప్రభుత్వ భూమిని కొంత మంది భూకబ్జాదారులు కబ్జాచేసి ప్రభుత్వ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. కావున ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని సంగారెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా %ూణ% సంగారెడ్డి ఆధ్వర్యంలో సర్వే చేసి, అమిన్ పూర్ తహసిల్దారునికి రిపోర్ట్ పంపించారు. ప్రభుత్వ భూమి అని సర్వే పూర్తి అయినప్పటికీ 993 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో హద్దులు పాతకపోవడం పట్ల ప్రజలు అనేక రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి భూ కబ్జాదారులు



నిర్మించిన ప్రహరి గోడను తొలగించి, తక్షణమే సర్వే ప్రకారం హద్దులు నియమించి ప్రభుత్వ భూమిని కాపాడాలని బీరంగూడ గ్రామ ప్రజలు కోరుకుంటూ.. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన శిక్ష వెయ్యాలని ప్రభుత్వాన్ని బీరం కూడా ప్రజలు కోరారు.



## అధైర్య పడొద్దు మేమున్నాము అంటున్న ఫోటోగ్రాఫర్లు

**- దశదినకర్మకు ఆర్థికంగా రూ.45 వేల అందజేత..**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 7:

గత 15 రోజుల క్రితం అచ్చంపేట పట్టణంలోని ఫోటోగ్రాఫర్ రావుల రాఘవేందర్ సతీమణి మరణించడంతో రాఘవేందర్ మనోధైర్యం కోల్పోయి ఉండడం పట్ల మేమున్నాము అధైర్య పడొద్దు అంటూ తోటి ఫోటోగ్రాఫర్లు అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దశదిన కర్మ సందర్భంగా రూ. 45 వేల ఆర్థిక సాయం రాఘవేందర్ కు అందజేయడం జరిగింది. అదేవిధంగా నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో మరో రూ.10 వేలు అందజేశారు. ఫోటో స్టూడియో పెట్టుకుని జీవనం గడుపుతున్న రాఘవేందర్ కు తోటి ఫోటోగ్రాఫర్లు చేతన అందించడం పట్ల భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. మేమున్నాము నీకు తోడు అదే చెప్పాడు అని తోటి ఫోటోగ్రాఫర్ రాఘవేందర్ కు ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడు, నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షుడు రాఘవులు, అచ్చంపేట తాలూకా ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నారాయణ, గౌడ్ ప్రధాన కార్యదర్శి షరీఫ్, షకీల్, వీరేందర్, ఇట్టి శేఖర్, కృష్ణ, అఖిల్, రామస్వామి, బోడ శివకుమార్ లతోపాటు ఫోటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కంటోన్మెంట్ కు నిధులు మంజూరు చేయాలి.**

**కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ డిమాండ్.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 07:

కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే కంటోన్మెంట్ లో అభివృద్ధి పనులను చేస్తున్నామని, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ అన్నారు. బుధవారం నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 3వ వార్డు గన్ రాక్ ఎంక్లేవ్, స్టాఫ్ రోడ్, సీతారం కాలని, మరియు 1వ వార్డులోని చిన్న తొకట, సంజీవయ్య నగర్ లలో జె. రామకృష్ణ పర్యటించి, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతీ సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ



మాట్లాడుతూ... అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించడం లేదని దుయ్యబట్టారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కంటోన్మెంట్ పై చిత్త శుద్ధి ఉంటే మిగిలిన 118 నియోజక వర్గాలకు నిధులు ఇస్తున్నట్లె కంటోన్మెంట్ నియోజక వర్గానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా స్పోక్స్ పర్శన్ బి.ఎన్ శ్రీనివాస్, 3వ వార్డు అధ్యక్షులు అరుణ్, 1వ వార్డు అధ్యక్షులు బిజెపి శంకర్, సంతోష్ కుమార్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్దార్థ్, కాలని వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న రవీందర్రావుని హెచ్చరించిన మండల అధ్యక్షులు కట్టనంత రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఆగస్టు 7



ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాలలో సూపర్వైజర్ మరియు, %జణూూ% గారి తనిఖీలలో భాగంగా లక్ష్మాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో విధి నిర్వహణ లోపం వలన లబ్ధిదారుల సూచన మేరకు ఉన్నత అధికారులు అంగన్వాడీ టీచర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు ఇదివరకే జరిగినప్పటికీ మల్లి తనిఖీలో భాగంగా జరిగిన సంఘటన కు వివరణ కోరగా వాటికి పొంతనలేని సమాధానం చెప్పలేక పాయసం తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని సమర్ధించవలసిన నాయకులు దీని బేసిగ్గా చేసుకుని ఉప్పునుంతల మండలం %దీ=ూ% పార్టీ అధ్యక్షులు రవీందర్ కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని కాంగ్రెస్ పార్టీ ఉంపునుంతలా మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి ప్రకటన ద్వారా అన్నారు. గతంలో వారికి అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. వారు చేసిన పొరపాటు వల్ల సస్పెన్షన్ అయినప్పటికీ తిరిగి వీధిలో చేర్పించింది కాంగ్రెస్ పార్టీని గుర్తు చేశారు. కానీ ప్రజలలో ఉనికి కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లో ఎట్టైనా సరే వారి ఉనికి కాపాడుకోవాలని ఉద్దేశంతో ఇలాంటి ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు అని చూపించారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలియజేశారు. అక్కడ జరిగిన సంఘటనలో స్థానిక నాయకత్వానికి గాని, శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ కు ఎలాంటి సంబంధం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి ,సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి,%దీూ% సెల్ అధ్యకులు తిరుప తయ్య గౌడ్,%×చీఖజ% అధ్యక్షులు రామచం ద్రయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నారమోని భాస్కర్, లక్ష్మయ్య, రాంబాబు,స్వామి,నివాస్ ఖశిం పాల్గొన్నారు.



# వెల్టూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ తారసింగ్

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆరో భరత్ ఆగస్టు 7



ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాడు సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు పాటించాలని అందుకు డాక్టర్స్, ఆశా వర్కర్లుగ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలుపాటించేలా ప్రజలకు సూచాలని వారు తెలిపారు. హాస్పిటల్ దగ్గరికి వచ్చిన పలువురు పేషంట్స్ ను డాక్టర్ గారు చూసి మెడిసిన్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య మరియు ఆశా వర్కర్స్ సిస్టర్స్ రాదభాయ్, జ్యోతి, మరియు ఆశా వర్కర్స్ చంద్రకళ, పద్మ తదితరులు అన్నారు..



# అద్దె బస్సులు కావాలనుకునే వారికి శుభవార్త చెప్పిన టిఎస్ ఆర్ టి సి తొర్రూర్డిపో మేనేజర్ వి.పద్మావతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 07

శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా అద్దె బస్సులు కావాలనుకునే వారికి టిఎస్ఆర్టిసిబివోసి చార్జీలో 10% డిస్కౌంట్ తో తక్కువ ఛార్జి కల్పిస్తున్నట్లు తొర్రూరు డిపో మేనేజర్ వి పద్మావతి శుభ వార్త తెలిపారు. అంతేకాకుండా ఈ అవకాశం తేదీ 5 -8 -2024 నుండి తేదీ 3- 9 -2024 వరకు అమలులో ఉంటుందని,. తొర్రూర్ డిపో పరిధిలో ఉన్న పట్టణ, గ్రామాల ప్రజలు పెల్లిళ్లకు శుభకార్యాలకు మే ము కల్పిస్తున్న ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసు కుని 10 శాతం డిస్కౌంట్ను పొంది మన సంస్థ ఆదా యాన్ని పెంచేందుకు ముందుకు రావాలని కోరారు. ఆసక్తి గలవారు బస్ బుకింగ్ కొరకు 7032182456, 9989148206 నంబర్లకు సంప్రదించవచ్చుని డిపో మేనేజర్ వి.పద్మావతి కోరారు..

# తపాలా సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం పరుచుకోవాలి




ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 7:

తపాలా శాఖ అందిస్తున్న సేవలు ప్రజల%శీ%ద్దరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సబ్ డివిజన్ పర్యవేక్షణ అధికారి రవి కుమార్ అన్నారు. కల్వకుర్తి సబ్ ఆఫీస్ పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో తపాలా శాఖ ప్రవేశ పెట్టిన పథకాల గురించి బుధవారం గ్రామ పజలతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... తపాలా శాఖ గ్రామ ప్రజలకొరకు అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు, రికవారింగ్ డిపాజిట్, సేవింగ్ అకౌంట్స్, ప్రొవిడింగ్ సేవింగ్ అకౌంట్స్, టైమ్ డిపాజిట్ లలో చిన్న మొత్తం లో పెట్టుబడి పెట్టి అధిక మొత్తం లో వడ్డీ అందిస్తుందని తెలిపారు.

గ్రామీణ ప్రజల కొరకు గ్రామీణ తపాలా భీమ పథకం పొందవొచ్చు నన్నారు. తక్కువ ప్రీమియంఎక్కువ బోనస్ పొందవచ్చుఅన్నారు. అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి 520/- రూపాయలు పెట్టి రూ. 10 లక్షలు బీమా పొందవచ్చు.. గ్రామం లో ఉన్న అన్ని పోస్ట్ ఆఫీస్ లలో ఈ పథకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సబ్ పోస్ట్ మాస్టర్ శివాజీ రాజు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సంధ్య, ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనం.. స్వచ్ఛ ధనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 7:



ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో పచ్చదనం... పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ... బుధవారం నియోజకవర్గంలోని చారకొండ మండలం కేంద్రంలో స్వచ్ఛతనం.. పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ప్రభుత్వం స్వచ్ఛదన%శీ% పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా సంబంధిత అధికారులు, సమస్యలు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

# తంగడపల్లి లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

సదాశివపేట (రూరల్) :



సదాశివపేట మండలంలోని తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సదాశివపేట మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వై. బంధయ్య ఉపాధ్యక్షుడు బి.బాలరాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వహించారని కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం తరపున సాధ్యమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు జీ. రమేష్,కే. సురేష్ బి.సురేష్, కె.చింటూ, దిలీప్, శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## గుడుంబాను ఉపేక్షించేది లేదు

- సారా తయారి, విక్రయం చేస్తే కఠిన చర్యలు..
- అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు
- మరిపెడ మండలంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల దాడులు..
- 62లీటర్ల సారాయి, 140కిలోల నల్లబెల్లం, 20కిలోల పటిక స్వాధీనం..

**మరిపెడ(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 07**

ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుడుంబా మహమ్మరిని ఉపేక్షించేది లేదని, సారా తయారు చేసిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ నాగేందర రావు హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని సోంలా తండా, బాల్య తండా, దుబ్బతండాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 62 లీటర్ల సారాయి, 140కిలోల బెల్లం, 20కిలోల పటిక స్వాధీనం చేసుకుని, 1100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ తయారీకి సంబంధించిన 10మందిపై కేసు నమోదు చేసి ,మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత నల్లబెల్లం, సారాయి వ్యాపారాలు చేస్తే ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయా తండాల్లో సారా వల్ల కలిగే దుష్పరి ణామాలపై అవగాహన కల్పించారు. దాడుల్లో మాను కోట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కిరణ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరెడ్డి, ఎసైలు నీరజ, నాగయ్య, మరిపెడ ఎసై గంద్ర సంతోష్, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాతికేళ్ల ప్రయాణం

### ఎంతోమంది విద్యార్థులకు అండా

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు07**

చదువుల పాలెం చర్లపాలెం ఉన్నత పాఠశాలకు 25 ఏళ్లుగా సబర్డినేటర్ పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులకు అటెండర్ అంటే సరళక్క అనే అనే విధానంగా అక్కున చేర్చుకున్న ఆ సబర్డినేటర్ ఎన్. సరళ పాఠశాల నుంచి బదిలీ అయ్యారు ఈ మేరకు డీఈఓ రామారావు హాజరై శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం చర్లపాలెంలో ఉన్నత పాఠశాలలో గత 24 సంవత్సరాలుగా చర్లపాలెం ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్ పనిచేసి బదిలీలో అమ్మాపురం పాఠశాలకు వెళ్లిన ఎన్.సరళ ను సన్మానిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సార్, ఈ సమావేశానికి అధ్యక్షత వహించినటువంటి ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య మాట్లాడుతూ.. సరళ గత 24 సంవత్సరాలు గా పనిచేసే ఎందరో విద్యార్థుల మన్నలను పొందిందని ఆమె సేవలు మరువలేని అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావిద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదవాలని ఈ సంవత్సరం పదవ తరగతిలో కనీసం రెండు 10/10 లు తీసుకువచ్చి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీజి శ్రీరాములు సార్, డిఎస్ఓ అప్పారావు ఉపాధ్యాయ బృందం తనుజ, స్వర్ణలత, ఉపేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, యాకూబ్ అలీ,కరుణాకర్ రెడ్డి, రవీందర్, మల్లయ్య, పద్మావతి రాధాదేవి పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీలు గ్రామాలకు తరలండి

- ఒక్కో కార్పొరేట్ కంపెనీ..ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలి
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం
- సిఎస్ఆర్ నిధులు వెచ్చించండి
- కార్పొరేట్ కంపెనీలను కోరిన మంత్రి సీతక్క



**ములుగు, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-ఆగస్టు 07**

సంసిద్ధత వ్యక్తం చేసిన దిగ్గజ ఐటీ కంపెనీలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ..ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంత్రి సీతక్క, %ంవతీజూ ఎవశీ% దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్ లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం,ఉపాధి, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూతనిచ్చేలా కంపెనీలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజకవర్గాల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చి%శీ%చేందుకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.






# సమాజ హితమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు

- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 07**

సమాజ హితమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల పరంపర కొనసాగుతుందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించారు. సేవా తరుణి నూతన అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి, ప్రధాన కార్యదర్శి ఆమంచి రాధిక, కోశాధికారి గాదె మణిలతో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్, సేవా తరుణి సంస్థలు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా అందత్వ నివారణే లక్షంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఆరోగ్య శిబిరాలు, క్లబ్ సభ్యుల వివాహ, జన్మదిన కార్యక్రమాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు. మన సమాజంలో ఆపదలో ఉన్న పొరుగువారికి, మహిళలకు సహకారం అందించాలనే సదాశయంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఏర్పడటం అభినందనీయమని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వివిధ లయన్స్ క్లబ్ లు సమాజానికి పలు సామాజిక సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, నిరక్షరాస్యత, తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమాజ హితమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడూ లయన్స్ క్లబ్ సేవలందిస్తూ ఉండాలని సూచించారు. మహిళలు నాయకత్వం వహిస్తే సమాజంలో మార్పులు చోటు చేసుకుంటాయని, అందుకు అనుగుణంగానే లయన్స్ క్లబ్ కు అనుబంధంగా సేవాతరుణి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి, మాజీ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మి నరసింహరావు, ఆర్ సి లయన్ ఆర్ వెంకట్ రెడ్డి,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సయ్యద్ హబీబ్,లయన్ ఆర్ వెంకన్న, జిల్లా క్యాబినెట్ కోశాధికారి నివేదిత రెడ్డి,ఎఫ్ డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ వి. శారద, జోన్ చైర్ పర్సన్ ఆర్.శ్రీదేవి, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ కిరణ్ కుమార్, ఇతర ప్రతినిధులు ఆర్ వెంకన్న, డాక్టర్ నాగవాణి టి వెంకట్ రెడ్డి, వజినపల్లి శైలజ, శ్రీదేవి రెడ్డి, రజిని , రాజ సుకన్య , పద్మావతి, రేణుక రెడ్డి, రజితలు పాల్గొన్నారు...







## లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన

# పోలీసులకు కమిషనర్ అభినందన

### లిఫ్టు డోర్లు తెరుచుకోక 40 నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక పోవడంతో లోపల ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ పెట్రో కార్ మరియు బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ మరియు ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీమాధవి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# బీటీ రోడ్డుకి శంకుస్థాపన: ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 07**

మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దుబ్బ తండ దుర్గమ్మ గుడి నుంచి గుబ్బె తండా, దుబ్బ తండ మీదిగా సుమారు 3కోట్ల రూపాయల అంచనా వేయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ ఎమ్మెల్యే రోడ్డును నిర్లక్ష్యం వహించి శిలాఫలకాలకి అంకితం చేసిన కానీ నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో తాండా వాసులకు రోడ్డు నిర్మించి తండావాసుల కోస తీరుస్తున్నామని తెలియజేశారు. తదనంతరం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని వాటర్ ట్యాంక్ల కోసం మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులతో కలిసి వివరాలు అడిగి తెలుసుకొని చర్చించటం జరిగింది. ఎమ్మెల్యే గారి వెంట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి

# పాలాభిషేకం

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 07 :** పెద్ద వంగర మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ పెద్ద వంగర నుండి కంద్యతండా, వంపు తండా, బొత్తలతండా, టిక్యా తండా, జయరామ్ తండా,రామోజీతండా,లను నూతనంగా (6) గ్రామ పంచాయ తీలుగా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి అంబేద్కర్ చౌరస్తా నందు గిరిజన ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో,జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచేందర్, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్,మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాను, సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపల శ్యాంమ్,మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య గౌడ్,సాంకేపెల్లి రవీందర్ రెడ్డి, లింగమూర్తి, బండారి వెంకన్న, గద్దల ఉప్పలయ్య,దంతలపెల్లి ఉపేందర్, వినోద్,బానోత్ వెంకన్న, దుద్య నాయక్ ముత్తినేని సోమన్న,పుణ్య నాయక్ సోమన్న నాయక్,సంపత్, శ్రీకాంత్, వెంకన్న నాయక్ జాటోత్ వెంకన్న,మండల ముఖ్య నాయకులు గ్రామ నాయకులు యూత్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్ధిదారులకు 70 లక్షల 50 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం అని కొనియాడారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలైన ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మరియు బిఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయుని పదవి విరమణ సన్మానం

**మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్ ) ఆగస్టు 7:**

పాపన్నపేట మండల కేంద్రంలోని %ళ్లాూ% పాపన్న పేట పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా పనిచేస్తున్న సిహెచ్ కిషన్ ఉద్యోగ విరమణ, అభినందన సభ ను పాపన్న పేటలోని మంజీరా గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం అయినా తపస్ పాపన్నపేట మండల శాఖ కిషన్ కు శాలువా మెమోంటోలతో ఘనంగా సన్మానించడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూరా రఘోతంరెడ్డి, మెదక్ మాజీ శాసనసభ్యులు పట్లోల్ల శశిధర్ రెడ్డి, మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్, పాపన్నపేట మండల ఎంఈఓ శ్రీ నీలకంఠం, మండల పరిధిలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు, వివిధ ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు విద్యార్థులు, తోటి స్నేహితులు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా డిప్యూటీ వైద్యాధికారి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆరో భరత్ ఆగస్టు 7**

ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాడు సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు పాటించాలని అందుకు డాక్టర్స్, ఆశా వర్కర్లుగ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలుపాటించేలా ప్రజలకు సూచాలని వారు తెలిపారు. హాస్పిటల్ దగ్గరికి వచ్చిన పలువురు పేషంట్స్ ను డాక్టర్ గారు చూసి మెడిసిన్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య మరియు ఆశా వర్కర్స్ సిస్టర్స్ రాదభాయ్, జ్యోతి, మరియు ఆశా వర్కర్స్ చంద్రకళ, పద్మ తదితరులు అన్నారు..